

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 11 సెప్టెంబర్ 2025

పేజీలు 12




**వీఆర్వో వేధిస్తున్నారు**

జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన భూ బాధితులు

వివరాలు 2లో






# ఘనంగా క్వాంటమ్ వాలీ హ్యాకథాన్ సెమీ ఫైనల్స్

## తిరుపతి కేంద్రంగా విద్యాసంస్థల భాగస్వామ్యంతో స్టార్టప్‌లు ప్రోత్సాహం : జిల్లా కలెక్టర్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పద్మావతి మహిళా వర్సిటీ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ అయ్యర్ ఎడ్యుకేషన్ సహ కారంతో పీఎం ఉష పథకం కింద ఆమరావతి క్వాంటమ్ వాలీ హ్యాకథాన్- 2025 సెమీ ఫైనల్స్ ను బుధవారం ధృతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. మహిళా వర్సిటీ ప్రాంతీయ కేంద్రంగా నెల్లూరు తిరుపతి కడప జిల్లాల కళా శాలలకు సేవలు అందిస్తూ ఎక్యూవిహెచ్ 2025 సెమీ ఫైనల్స్ నిర్వహించడం గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసా య ఆధారిత రాష్ట్రం అయినప్పటికీ, ఐటీ విప్లవంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్న అన్నారు. సేవారంగం ఉపాధి, అభివృద్ధి రంగాలలో ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఎక్యూవిహెచ్ నిర్వహణలో ఏపీఎస్సిహెచ్ఈ కీలక పాత్ర పోషిస్తోందని మిగతా 2లో..






## టీటీడీ ఈవో బాధ్యతల స్వీకరణ



**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియోగా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు.






# విద్యార్థుల డ్రాప్ అవుట్‌లను తగ్గించడానికి / చర్యలు చేపట్టాలి

**మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో పాఠశాలలలో గల విద్యార్థుల డ్రాప్ అవుట్ లను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు విద్యార్థుల డ్రాప్ అవుట్, అనీమియా పరీక్షలు, పౌష్టికాహారం అందించడం, తదితరాల పై సమగ్ర శిక్షా ఏపిసి వెంకట రమణారెడ్డి తో కలసి ఎంఈఓ లు, హెచ్ఎం లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 2025 నాటికి 4,202 మంది విద్యార్థులను మిగతా 2లో..

### ఘనంగా క్వాంటమ్ వాలీ

# హ్యాకథాన్ సెమీ ఫైనల్స్

మొదటిపేజీ తరువాయి

ప్రశంసించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఉన్న పెద్ద ఎత్తున కళాశాలు, విశ్వవిద్యాలయాలు యువ ప్రతిభకు మంచి వేదికగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు.

**విద్యాసంస్థల భాగస్వామ్యంతో స్టార్టప్‌లు ప్రోత్సాహం..**

అంతర్జాతీయ స్థాయిలో భవిష్యత్తు క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అమరావతిలో "క్వాంటమ్ వాలీ" ని స్థాపించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇది భారత ప్రభుత్వ రూ.6,000 కోట్ల నేషనల్ క్వాంటమ్ మిషన్ లో భాగమని, దీనికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ రూపకల్పన, పెట్టుబడుల వ్యూహం, బహుళ సంస్థల భాగస్వామ్యం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థి బృందాలను ఆయన అభినందిస్తూ, ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, తిరుపతి కేంద్రంగా ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పరిశ్రమ%-%విద్యాసంస్థల భాగస్వామ్యంతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నదని, ఇందులో అదానీ, నవయుగ, అమర రాజా వంటి వ్యాపార భాగస్వాములు మద్దతు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇందులో నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాలకు చెందిన 18 కళాశాలల నుండి వచ్చిన సుమారు 220 మంది విద్యార్థులు 18 మంది ఎస్ పి ఓ సి ఎస్ పాల్గొని, హ్యాకథాన్ సెమీ ఫైనల్ రౌండ్ విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ సర్టిఫికెట్లు నగదు బహుమతులను అందజేశారు. ప్రతి థీమ్‌లో విజేతలకు రూ.10 వేలు, రన్నరప్‌లకు రూ.5 వేలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విసి ప్రొఫెసర్ వి.ఉమ, ప్రొఫెసర్ రిజిస్ట్రార్ ఎన్.రజని, ఏపీఎస్సిహెచ్ఈ ప్రొఫెసర్ జి.రోసయ్య హాజరయ్యారు. సెమీ ఫైనల్ విజేతలు త్వరలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించే ఎక్స్యూవిహెచ్ ఫైనల్స్ పోటీలో పాల్గొంటారని డాక్టర్ జె సూర్యకుమార్ తెలిపారు.

# వీఆర్వో వేధిస్తున్నారు..

**– జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన భూ బాధితులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమిని ఆన్లైన్లో నమోదు చేయక మురకంబట్టు వీఆర్వో వేధిస్తున్నారని పెనుమూరు మండలం, కలవకుంట పంచాయితీ, పూనే పల్లి గ్రామానికి చెందిన కలందర్, తల్లి హసీనాబీ బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితుడు కలందర్ మీడియాతో మాట్లాడుతూ తమకు చిత్తూరు మండలం పూనే పల్లి గ్రామం, 81 మురకంబట్టు రెవెన్యూ దాఖల సర్వేనెంబర్ 296 /జి నందు రెండు ఎకరముల పుంజా భూమి కలదని, సంబంధిత భూమి తన తండ్రి హుస్సేన్ సాహెబ్ పేరు మీద కలదని ఇందుకు సంబంధించి వన్ బి, ఈ సి, ఆర్ హెచ్ కాపీలు కలవని, తన తండ్రి 24 సంవత్సరాల క్రితం నుంచి కనబడుటలేదని, దీనికి సంబంధించి తాము ఫిర్యాదు చేయగా 2022 వ సంవత్సరం అక్టోబర్ నెల 9వ తేదీన తాసిల్దార్ ఎండార్స్మెంట్ కాపీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కారణంగా 2015 వ సంవత్సరంలో తమ తండ్రి పేరు మీద గల సర్వే నెంబర్ను ఆన్లైన్లో తొలగించారని, ఇందుకు సంబంధించి తాము ఆర్డిఓ కోర్టు నందు కేసు వేయడంతో తమకు అనుకూలంగా నవంబర్ 7 2024వ సంవత్సరం ఆర్డీవో జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు అనేకమార్లు తాము అర్బన్ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అర్బన్ తాసిల్దార్ మురకంబట్టు వి ఆర్ ఓ తమ భూమిని ఆన్లైన్ లో పెట్టడానికి రేపు ఎల్లుండి మరలా రండి బిజీగా ఉన్నామంటూ తమను వేధిస్తున్నారని, జీవనోపాధి కోసం బెంగళూరులో కూలి పని చేసుకునే తాము తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ జీవనం గడవడమే కష్టతరంగా మారుతోందని, తమకు ఈ భూమి తప్ప వేరే ఆస్తులు లేవని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

### గ్రామ రెవెన్యూ సహాయకుల

## సమస్యలు పరిష్కరించండి



**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సదస్సు ను జయప్రదం చేయాలని వి.ఆర్.ఏ. గూడూరు డివిజన్ అధ్యక్షులు పారిచర్ల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. బుధవారం గ్రామ ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేలు, వీఆర్వో మరియు అటెండర్లు కు ప్రమోషన్లు గ్రామ రెవెన్యూ సహాయకులు వి.ఆర్.ఏ.లు చాలీచాలని వేతనాల తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. ఈనెల 15వ తేదీన మాయాబజార్ లోని వాటర్ ట్యాంక్ వద్ద నున్న డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి వివేకానంద రోడ్డు మీదగా గూడూ రు సబ్ కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని తమ సమస్య లపై వినతి పత్రం అందజేయడం జరుగుతుందని న్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఏ.నాయకుల సంఘం జిల్లా కార్యదర్శి కొల్లపూడి సుబ్బయ్య, గూడూరు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు సమయాల రామయ్య పాల్గొన్నారు.

### స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డైరెక్టర్

## శ్రీ నగలపాటి నాగేశ్వర రాజు సన్మానం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలంలో ఎం ఎం విలాసం పంచాయతీ గుట్ట కింద ఇండ్లు గ్రామానికి చెందిన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్గా నగలపాటి నాగేశ్వ ర రాజు ఎంపిక కావడంతో చిత్తూరు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కటిక పల్లి ఎక్స్ సర్పంచ్ వరదయ్య యాదవ్ , నెల్లెపల్లి మెట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ గారు, కార్వేటినగరం మండల అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ కేశవ కుప్పం గ్రామపంచాయతీ ఎక్స్ సర్పంచ్ శ్రీ రవి రాజు, ఎం ఎం విలాసం గ్రామపంచాయతీ ఎక్స్ సర్పంచ్ మరియు కృష్ణాపురం ప్రాజెక్ట్ నీటి సంఘాల ప్రెసిడెంట్ చిరంజీవి పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 16 మందికి రూ.1,60,000/- ల జరిమానా

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్. తెలుపుతున్నారు, ఆయన ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు.తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన ఆటో డ్రైవర్ల పై ద్విచక్ర వాహన దార్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 16 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 16 మందికి 160,000 /- జరిమాన విధించ్చారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును అభినందించారు జిల్లా ఎస్పీ తిరుపతి ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు.

## విద్యార్థుల డ్రాప్ అవుట్‌లను తగ్గించడానికి చర్యలు చేపట్టాలి

డ్రాప్ అవుట్ గా గుర్తించగా ఇప్పటి వరకు 1,997 మంది విద్యార్థులను తిరిగి వివిధ పాఠశాలలలో చేర్పించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో తిరిగి చేరిన డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను ఎంఈఓ లు పాఠశాల వారీగా హెచ్ ఎం ల ద్వారా ప్రొఫార్మా రూపంలో తయారుచేసి సమర్పించాలన్నారు. దీనితో పాటు పాఠశాలల్లో చేరని డ్రాప్ అవుట్ విద్యార్థులను త్వరలో పాఠశాలలకు పంపేలా వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. డ్రాప్ అవుట్ లతో పాటు లాంగ్ ఆబ్సెంట్ ల వివరాలను సేకరించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి కారణాలు తెలుసుకోవాలన్నారు. జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన విద్యార్థుల సమాచారం ను సేకరించాలన్నారు. ప్రతి మండలం లో ఒక పాఠశాలను మాడెల్ స్కూల్ గా తీసుకుని అందులో ప్రతి తరగతిలోని విద్యార్థులు తరువాత తరగతికి ఎంత అందని వెళుతున్నారు, మిగిలిన విద్యార్థులు పాఠశాలకు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. కిశోర బాలికలకు ప్రతి త్రైమాసికానికి ఒకసారి మెడికల్ ఆఫీసర్ ద్వారా అనీమియా పరీక్షలు నిర్వహించాలని డిఎంహెచ్ఓకు ఆదేశాలు ఇస్తామని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నతమైన విద్యను అభ్యసించ గలరన్నారు. దీనికో తోడు పాఠశాలలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంను దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజనంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మెనూను అమలుపరచాలన్నారు. రాగిజావ, చిక్కి వంటివి క్రమం తప్పకుండా పాఠశాలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు ఆహారంను గ్యాస్ స్టౌ పై వండేలా చర్యలు తీసుకోవాలని, కట్టెల పొయ్యిని వాడవద్దన్నారు. గ్యాస్ సరఫరా సమస్య ఉన్న పాఠశాల వివరాలను తెలియజేస్తే వేరొక గ్యాస్ ఏజెన్సీలతో మాట్లాడి గ్యాస్ పంపిణీకి చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమం లో విద్యా శాఖ ఏ డి సుకుమార్, ఎం ఈ ఓ లు, హెచ్ ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక నిమజ్జనం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ గ్రామపంచాయతీ వారపుంత సంత బుధవారం అంగ రంగ వైభవంగా వినాయక నిమజ్జ నోత్సవాలు జరిగాయి. 15 రోజుల పూజలు నిర్వహించి అనంతరం గణనాథుడిని గంగమ్మ ఒడిలోకి తరలించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రమ్స్, డిజేలు, బ్యాండు వాయిద్యములతో నృత్య ప్రదర్శనల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా గ్రామపుర వీధులలో ఊరేగిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీఐ హనుమంతప్ప, ఎస్ఐలు గోవింద్ స్వామి ఏలుమలై రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

# కిశోరి బాలికలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన



**గూడూరు, మేజర్‌న్యూస్:** కిశోరి బాలికలకు బాల్య వివాహాలు వాటి అనర్థాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు ఉన్నత పాఠశాలల్లో అవగామన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం గూడూరు మండలం నెన్నూరు పంచాయతీ గొల్లపల్లి, చిల్లకూరు మండలం ఎన్ఆర్‌పల్లి, చిల్లకూరు ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలతో జరిగే అనర్థాలను కిశోరి బాలికలకు వివరించారు. 18 సంవత్సరాలు నిండక మునుపు వివాహం చేయరాదని దీని కారణంగా రక్త హీనత, తల్లి బిడ్డ ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకు హక్కులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, స్వీయ సంరక్షణ, మొదలగు అంశాలపై అవగామన కల్పించారు. చిన్నారులు ఒక లక్ష్యంతో చదువు కొనసాగించా లని సంకల్పం తీసుకోవాలన్నారు. కిషోర్ బాలికలకు కిషోర్ వికాసం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. పిల్లలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ ఎసిడిపిఓ శారదమ్మ, సూపర్ వైజర్ చెంచు లక్ష్మి, రేణుకమ్మ, అంగన్‌వాడి వర్కర్లు భారతి, లీలావతి, అలేఖ్య, కమల పెంచలమ్మ, ఇంద్రావతి, సుజాత, ప్రసన్న, హెచ్ఎంలు విజయలక్ష్మి, జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- చుడా చైర్ పర్సన్ కటారి హేమలత**





**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగాఉండాలని నా ఆరోగ్యం నా హక్కు నినాదంతో ముందు కెళ్లాలని, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చుడా చైర్ పర్సన్ కతారి హేమలత తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా వైద్యశాఖ టిబి శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం మెసానికల్ గ్రౌండ్ నుండి మరాతాన్ కార్యక్రమం చూడ చైర్ పర్సన్ కతారి హేమలత మరియు అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డా. వెంకట ప్రసాద్ జెండా ఊపి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చుడా చైర్ పర్సన్ మాట్లాడుతూ చాలా మంది ఎయిడ్స్ వ్యాధి వచ్చినట్లయితే చాలా ఇబ్బంది పడుతుంటారని, ఎయిడ్స్ సోకిన వారిని ఎవరూ చులకనగా చూడ కూడదని ప్రజల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... దేశంలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులలో మన రాష్ట్రము రెండవ స్థానంలో ఉందని మన జిల్లాలో ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా చికిత్స పొందుచున్న హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సుమారు 3 వేల మంది ఉన్నారని తెలిపారు . జిల్లాలో మొత్తం 9ఐ.సి.టి.సి. కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని మరియు వ్యాధిగ్రస్తులకు ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నియంత్రణ చేయడానికి వీలుందని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు, ట్రాన్స్ జెండర్స్ కు మొదటి, రెండవ బహుమతుల వారికి సర్టిఫికెట్లను అందజేశారు. మొదటి బహుమతి సాధించిన వారికి రూ.10 వేలు మరియు రెండవ బహుమతికి సాధించిన వారికి రూ.7 వేలు అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో సిఐలు నిత్య బాబు, మహేష్ కుమార్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి బాలాజీ, సంబంధిత డాక్టర్లు, అధికారులు, పిటి మాస్టర్లు, దిశా సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థిని, విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి పోలీసు స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 88/2025లో చౌడేపల్లి మండలం, రాజులూరు గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమారుడు గోవర్ధన్ అనే ఎ2 ముద్దాయిను బుధవారం పెద్దపంజాణి మండలం కోగిలేరు క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పెద్దపంజాణి ఎస్సై ధనుంజయ రెడ్డి తెలిపారు. కాగా ఇదే కేసులో గౌనివారిపల్లి గ్రామానికి చెందిన సాతుపాటి సుమతిని అరెస్టు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి అక్రమంగా తరలించడము, అమ్మకము చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంద్ర మధుబాబు (యన్ ఆర్ఐ) ఆస్ట్రేలియా నిధులతో అభివృద్ధి కార్యక్రమం




**పూతలపట్టు, మేజర్‌న్యూస్:**
పూతలపట్టు మం డలం, పోటుకనుమ గ్రామ పంచాయతీ నందు గల పోటుక నుమ చెరువుకు నీళ్లు వచ్చేలా కాలువ పూడికతీత కార్యక్రమం ఈ రోజు ప్రారంభించారు. ఈ పనికి అయ్యే నిధులు మొత్తం పోటుకనుమ గ్రామానికి చెందిన యన్ ఆర్ఐ అంద్ర మధుబాబు సమకూరుస్తున్నారు. వారికి పోటుకనుమ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పేటమిట్ట గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, చెరువు కమిటీ చైర్మన్ యువరాజులు నాయుడు, మాజీ చెరువు కమిటీ చైర్మన్ అంద్ర చంద్రబాబు నాయుడు, మాజీ గ్రామ కమిటీ అధ్యచ్చులు నటరాజులు నాయుడు, మాజీ ఎస్ సి సెల్ అధ్యక్షులు సుబ్బరాజులు, వీ ఆర్ ఓ నాగేంద్ర, లక్ష్మీపతి నాయుడు, ఆంజనేయులు నాయుడు, రాజేంద్ర నాయుడు, చెంగల్ రాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# సీఆర్ రావు సేవలు చిరస్మరణీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ గణాంక శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో సీఆర్ రావు 105వ జన్మదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీడీ నాయుడు, ఆర్కాట్ లక్ష్మీకాంతమ్మ ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ సీహెచ్ అప్పారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సీఆర్ రావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను వీసీ కొనియాడారు. విభాగాధి పతులు వీసీని జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ ప్రొఫెసర్ వీవీరావు, గణిత విభాగం అధ్యాపకులు జయసుబ్బారెడ్డి, భారతి, సుగుణమ్మ, రాజనీతి శాస్త్రం అధ్యాపకులు మురళీధర్, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి:కలెక్టర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**
గుణంకశాస్త్రం, డేటా సైన్సు అత్యాధునిక వినియోగలను అందిపుచ్చుకొని విద్యార్థులు అంతర శాఖ పరిశోధనలు అంకితభావం, నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో తుమ్మలగుంట లోని నలంద నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ సొసైటీ ప్రాబబిలిటీ అండ్ స్టాటస్టిక్స్ డేటా సైన్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ విసి ఉమ, ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కె ఎస్ సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎల్ఎస్ ప్రకాష్ రావుతో కలసి ప్రారంభించారు. అలాగే ప్రొఫెసర్ సి ఆర్ రావు 105వ జయంతి సందర్భంగా గుణాంక శాస్త్ర విభాగంలో స్ట్రాజికల్ లెర్నింగ్ అండ్ డేటా సైన్స్ ఫౌండేషన్ అండ్ అప్లికేషన్స్ జాతీయ వర్క్ షాప్ ను సి ఆర్ రావు సెమినార్ హాల్లో ప్రారంభించారు. అనంతరం స్టాటస్టిక్స్ కన్సల్టెన్సీ సెల్ ప్రొఫెసర్ పిసి మహాలనోబిస్ కంప్యూటర్ లాబరేటరీని సందర్శించారు. తర్వాత సి ఆర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుణాంక శాస్త్ర విభాగం విభాగాధిపతి డాక్టర్ ఎం శివపార్వతి, ప్రొఫెసర్ పి రాజశేఖర్ రెడ్డి, ఐ ఎస్ పి ఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ పిజి శంకరన్, ప్రొఫెసర్ బిఎల్ఎస్ ప్రకాష్ రావు, ఐఐటి గరకపూర్ డీన్ ప్రొఫెసర్ సోమేశ్ కుమార్ ప్రసంగించారు. డేటా మైనింగ్ ద్వారా జ్ఞాన అన్వేషణ వాస్తవ సంవత్సర పరిష్కారంలో వాటి వినియోగాన్ని తెలియజేశారు. ఇందులో మహిళా వర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# పారిశుధ్య కార్మికులకు ఉచిత కంటి పరీక్షలు



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:**
తిరుపతి జిల్లా సూళ్లూరు పేట పురపాలక సంఘం కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్యం కార్మికులకు అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుదవారం ఉచిత కంటి పరిక్షలు నిర్వహించారు. ఈ ఉచిత కంటి పరిక్షలకు సుమారు150 మంది మున్సిపల్ సిబ్బంది కంటి పరిక్షలు చేయించుకోవడం జరిగింది. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ ద్రుష్ట్యా చేపట్టిన ఈ యొక్క సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అమెరికన్ ఐ ఆస్పిటల్ వైద్య బృందానికి పురపాలక సంఘం కమీషనర్ కె. చిన్నయ్య ప్రత్యేక ధ్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

# 13 న పేటలో జానపద సంబరాలు...



**సూళ్లూరు పేట, మేజర్ న్యూస్:**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని హోలీ క్రాస్ హైస్కూల్ వేదికగా ఈ 13 న ఆంధ్రప్రదేశ్ బాషా సంస్కృతి శాఖ వారి సౌజ్యంతో కళా భారత్ వెంకటగిరి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న జాన పద సంబరాలు నిర్వహిస్తున్నట్లు 'మాష్టర్ మస్తాన్ తెలిపారు. శని వారం సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు జానపద సంబరాలు జరుగుతుందని అన్నారు. జానపద నృత్యములలో అసక్తి ఉన్న కళాకారులు ఎవరైన జాన పద పదర్శనలో పాల్గొనవచ్చునని అన్నారు. జానపద నృత్యం పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమెంటో మరియు సర్టిఫికేట్ ఇవ్వడం జరుగు తుందని అన్నారు. ఉత్సాహం ఉన్న ప్రతి ఒక కళాకారులు సద్వినియోగపరుచుకుని తమ కళలను ప్రదర్శించవలసినదిగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మస్తాన్ తెలిపారు.

# జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. సదస్సు జరగనున్న రాహుల్ కన్వెన్షన్ సెంటర్, అతిథులు బస చేయనున్న హోటల్ గదులను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు చక్కగా సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప , వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.





## టీటీడీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

**టీటీడీ చైర్మన్ బీఅర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన పూర్వపు ఈఓ శ్యామలరావు**

టీటీడీ చైర్మన్ బీఅర్ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన పూర్వపు ఈఓ శ్యామలరావు. ఈఓగా పదవీకాలంలో తనకు సహకరించిన చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపిన శ్యామలరావు. శ్యామలరావును శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అందజేసిన చైర్మన్ బీఆర్ నాయుడు.

## ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతుల పై సమీక్ష సమావేశం

**- జిల్లాలో 181 నీటి పారుదల ట్యాంకుల మరమ్మత్తులు, పునర్నిర్మాణం,పునరుద్ధరణ**
**- రూ.515.18 కోట్లతో ప్రాజక్టు అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపాలి**
**- దశ కార్యక్రమం ద్వారా 33 కరువు ప్రభావిత మండలాలకు లబ్ది**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లాలో 181 నీటి పారుదల ట్యాంకుల పునరుద్ధరణకు సుమారు -రూ.515.18 కోట్లతో RRR దశ-Ⅱ ప్రాజక్టుకు అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపుటకు జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, కేంద్ర భూగర్భ జల, జిల్లా భూగర్భ జల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. బుధవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి అమలు పర్యవేక్షణ కమిటీ (DLI & MC) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దశ (రినోవేషన్, రిస్టోరేషన్ అండ్ రేజువేనేషన్) (మరమ్మతులు, పునరుద్ధరణ పునర్నిర్మాణం) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో చర్చించారు. జిల్లాలో 181 నీటిపారుదల ట్యాంకులను ప్రతిపాదనల నివేదికలు పంపుటకు సిద్ధం చేయాలన్నారు. ఈ 181 ట్యాంకుల ద్వారా మొత్తం 30,081.85 హెక్టార్ల ఆయకట్టు ప్రయోజనం లభించనుందని, ప్రతిపాదిత పనులకు అంచనా వ్యయం సుమారు రూ. 515.18 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 33 కరువు ప్రభావిత మండలాలు లబ్ధి పొందనున్నాయని, అలాగే RIAD పరిధిలోని 34 మండలాలు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం పొందనున్నాయని తెలిపారు. బండ్లు, ఇన్నర్లు, స్లూయిస్‌లు, సరఫరా ఛానెల్లు నీటిపారుదల ఛానెల్ల మరమ్మతులు చేపట్టనున్నామని, ప్రాజెక్టు కార్యచరణపై సమగ్రంగా చర్చించి తదుపరి రాష్ట్ర సాంకేతిక కమిటీ ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి పారుదల శాఖ ఎస్.ఈ రాధా కృష్ణ,ఎస్.ఈ చిత్తూరు వెంకటేశ్వర రాజు, ఎస్.ఈ నెల్లూరు దేశీ నాయక్, తిరుపతి ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, డ్వామా పి.డి. శ్రీనివాస్ ప్రసాద్, భూగర్భ జల శాఖ డి.డి శోభన్ బాబు, కేంద్ర భూగర్భజల శాఖ అధికారులు, శ్రీ కాళ హస్తి, వెంకటగిరి, గూడూరు ఈ ఈ లు వెంకటశివారెడ్డి, బాబు, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా గ్యాస్ లైన్లు పేరుతో రోడ్లు ధ్వంసం

### - పట్టించుకోని అధికారులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గ్యాస్ పైప్ లైన్ పేరుతో నాయుడుపేట పట్టణంలో విచ్చలవిడిగా రోడ్లు తవ్వేస్తున్నారని అధికారులు దీనిపై నామమాత్రపు చర్యలు కూడా పాల్పడం లేదని నాయుడుపేట సిపిఎం నాయకులు శివకవి ముకుంద మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయుడుపేట ఎన్ హెచ్ ఏ రోడ్డైన మున్సిపాలిటీ రోడ్డైన ఎవరి పర్మిషన్ లేకుండానే అంతా మా ఇష్టం అంటూ ప్రైవేటు వ్యక్తులు గుంటలు తవ్వేస్తున్నారు గుంటలోడే సమయంలో అక్కడ ఏమన్నా వాళ్లకు అవసరం లేదు గుంటలు తవ్వేసి వారి పైపులైను వేయడం మాత్రమే వాళ్లకు ముఖ్యం. మంగళవారం అర్ధరాత్రి నుంచి గాంధీ పార్క్ వద్ద లోడుతున్న గుంతల కారణంగా మున్సిపాలిటీ వాటర్ లైన్ పగిలిపోయి త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, రోడ్డు మీద నీళ్లు ప్రవహిస్తున్న మున్సిపల్ కమిషనర్ అదేమీ పట్టించుకోకుండా అనుమతులు లేకుండా గుంటలు లోడి పైప్ లైన్ పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా మున్సిపాలిటీ వర్కర్స్ చేత కార్పొరేటర్ల కోసం వృధాశ్రమ చేయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అదే ప్రజలు ఎవరైనా ఇలా మునిసిపాలిటీ సంబంధించిన ఆస్తులు ధ్వంసం చేస్తే మున్సిపల్ కమిషనర్ ఇలాగే మున్సిపాలిటీ నిధులతో బాగు చేయించుకుంటారా అని ఆయన ధ్వజమెత్తారు.ప్రజలకు ఉపయోగపడే పనులు చేయమని ప్రజలు ప్రజా సంఘ నాయకులు అడిగితే మున్సిపాలిటీలో డబ్బు లేదంటూ సమాధానం ఇస్తున్న కమీషనరు ఇలా వృధా ఖర్చులు పెట్టడానికి డబ్బులు ఉంటాయ అని అడిగారు.ఒకవైపు గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోయి స్కూలు పిల్లలు,ఉద్యోగస్తులు ఇబ్బంది పడుతున్న మరోవైపు ప్రజలకు నీటి సరఫరా ఆగిపోయి ఇంటి అవసరాలకు నీళ్లు లేక పాట్లు పడుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు.ఈ విషయంపై ప్రజలు ప్రజా సంఘ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు ప్రజల బాధలను ఫోన్ ద్వారా వినిపించిన ఆయన ఆ ప్రదేశానికి రాకుండా మళ్లీ మాట్లాడతాను అంటూ నిర్లక్ష్యంగా ఫోన్ పెట్టాడు సరి కాదన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడానికి అధికారంలోకి వచ్చిందంటూ ప్రతి సమావేశంలో గంటాపరంగా చెబుతున్నారు. మరి ఇలాంటి నిర్లక్ష్యపు విధానాలు అవలంబిస్తు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారుల వైకిరిని చూసి చూడనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో ఆమెటి అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజల శ్రేయస్సుకై ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.








## నైపుణ్యాలతో ఉన్నతోద్యోగాలు సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**విద్యతోపాటు విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత ఉద్యోగాలు సాధ్యమవుతుందని, తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని ప్రిన్సిపల్ డాక్టర్ జె.ప్రకాష్ రెడ్డి తెలిపారు. కొండారెడ్డి రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో సీనియర్ ఎంసిఏ, ఎంబిఏ విద్యార్థులకు ఎంప్లాయబిలిటీ స్కిల్స్ పై ఏడు రోజుల సదస్సు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు చేత పట్టుకుని బయటికి వస్తున్నారని, వివిధ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్న అర్హత సాధించలేకపోతున్నారన్నారు. ఇందుకు ప్రధాన కారణం విద్యార్థులకు తగిన నైపుణ్య శిక్షణలో స్కిల్స్ లేకపోవడమే కారణమన్నారు. విద్యార్థులు ఉన్నత చదువుతోపాటు నైపుణ్యాలను మంది పుచ్చుకొని ఆత్మవిశ్వాసం పట్టుదలతో ఎంచుకున్న రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాపరంగా కళాశాలలో నైపుణ్య శిక్షణలో కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ట్రైనర్ యశ్వంత్, హెచ్ ఓ డి లు డాక్టర్ పి నిరంజన్ రెడ్డి, పి మధుర, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా నగరి గంగ జాతర

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో గంగమ్మ జాతర సందర్భంగా చావడి వద్ద మంగళవారం మహాశక్తి శివలింగ దర్శనం ప్రారంభం, అనంతరం 5 గంటలకు ఓరుగుంటాపురం నుండి వనదుర్గాదేవి అలంకర ణతో ఓరుగుంటాలమ్మ, దేశమ్మ గుడి నుండి మహిషాసుర మర్దిని అలంకరణతో దేశమ్మ బయ లుదేరి బస్టాండ్ మీదుగా చావడి వద్దకు బ్యాండ్ మేళాలతో, డీజే పాటల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపు గా తీసుకెళ్లారు, అమ్మవారి భక్తులు హారతులతో బ్రహ్మరథం పట్టారు తమ ముక్కు బడులను చెల్లించు కొన్నారు. రాత్రి 11 గంటలకు తలారి వీధి గంగమ్మ గుడి వద్ద గంగమ్మ ఊరేగింపు ప్రారంభమై బాణాసంచా నడుమ గాండ్ల వీధి, పెరుమాళ్ గుడి వీధి, రెడ్డివారి సందు మీదుగా గంగమ్మ వేపాక పందిరి గుడిసె వద్దకు బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు చేరుకుంది.



## శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ వెంకటగిరి జాతరకు సిద్ధం

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన వెంకటగిరి శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం అయ్యింది. వెంకటగిరి జాతర రాష్ట్ర ప్రభుత్వ పండుగ కావడంతో జాతర నిర్వహణకు భారీ ఏర్పాట్లు జరిగాయి. జాతరలో భక్తజనులు అమ్మవారిని దర్శిన్చుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్నిరకాల ఏర్పాట్లు చేసింది. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలతో, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర పురస్కరించుకుని భక్తజనులు సాంప్రదాయ పూజలు, ఆచారాలను భక్తి శ్రద్ధలతో చేపడుతున్నారు. ఈరోజు అర్ధరాత్రి తరువాత అమ్మవారి ఉత్సవ శోభాయాత్ర కన్నుల పండువగా జరగనుండగా, తెల్లవారుజామున నడివీధి ఆలయం వద్ద అమ్మవారి నిలుపు జరగనుంది. రేపు ఉదయం నుండి అమ్మవారిని లక్షలాది మంది భక్తజనులు, వీఐపీలు, ప్రముఖులు దర్శనం చేసుకోనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. రేపు సాయంత్రం 5 గంటల ప్రాంతంలో అంగరంగ వైభవంగా జరిగే విరూప శోభాయాత్ర అనంతరం, కైవల్యానది తీరంలోని మండపం నందు అమ్మవారి ప్రతిమ విరూపణ ఘట్టంతో వెంకటగిరి జాతర పరిసమాప్తం కానుంది.



# కృష్ణగిరి కేఆర్‌పీ డ్యాంలోకి దూకిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఇద్దరి మృతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జయప్రకాశ్ రోడ్డుకు చెందిన లక్ష్మణమూర్తి కుటుంబానికి చెందిన నలుగురు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి కేఆర్‌పీ డ్యాంలో నీటిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకొన్న ఘటన బుధవారం కుప్పంలో విషాదం చోటు చేసుకుంది. ఇందులో ఇద్దరు మృతి చెందినట్లు, ఇద్దరు సురక్షితంగా బయటపడినట్లు క్రిష్ణగిరి కేఆర్ పి డ్యాం పోలీసులు, స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు కుప్పం ప్రాంతానికి చెందిన లక్ష్మణమూర్తి (50), అతని భార్య జ్యోతి (40), జ్యోతి కుమార్తె కీర్తిక(20), జ్యోతి తల్లి శారదమ్మలు (70), నలుగురు సభ్యులు బుధవారం కృష్ణగిరి కేఆర్‌పీ డ్యాం వద్దకు వచ్చారాని, కేఆర్‌పీ డ్యాం నీటిని విడుదల చేసే ప్రాంతానికి వెళ్లారు. పర్యాటకులుగా వెళ్లి ఒక్కసారిగా ఒకరి తర్వాత ఒకరు నీటిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అక్కడ చేపలు పట్టే కొందరు వ్యక్తులు ఇది చూసి వెంటనే నీటిలోకి దూకి వారిని రక్షించే ప్రయత్నం చేశారు. ఇందులో జ్యోతి, ఆమె కుమార్తె కీర్తికలను మత్స్యకారులు రక్షించారు. లక్ష్మణమూర్తి, శారదమ్మలు ఇద్దరూ నీటిలో మునిగి చనిపోయారు. సమాచారం అందుకున్న క్రిష్ణగిరి కేఆర్ పి డ్యాం పోలీసులు రక్షించిన వారిని చికిత్స నిమిత్తం కృష్ణగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన, అందుకు గల కారణాలపై కేఆర్‌పి డ్యాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు పోలీసుల విచారణలో ఇంకా తెలియాల్సి ఉంది.







## కాణిపాకం గణనాధుని సేవలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మోదిలియర్ కార్పొరేషన్ చైర్మన్

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మోదిలియర్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ స్వామివారిని మంగళవారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట పుట్టాలమ్మను దర్శించుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి, మేజర్ న్యూస్:** రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ దొడ్డమిట్ట గ్రామంలో వెలిసిన కట్టపుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. బుధవారం తుడా చైర్మన్, టీటీడీ బోర్డు బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి జాతరలో పాల్గొని కట్టపుట్టాలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్ కు ఘనంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన ఏర్పాట్లను చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శన అనంతరం తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మహిమాన్వితమైన కట్ట పుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్ట పుట్టలమ్మ ఆలయ చైర్మన్ రాజేంద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుజ్జినాయుడు, వెంకటాచలం, సుధా, రామ్ నారాయణ, మోహన్, శీను, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు..



## కాణిపాకంలో చంద్రప్రభ వాహనంపై ఊరేగిన వరసిద్ధుడు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో ఆగస్టు 27 వతే ది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమళ పుష్పలతో అలంకరించిన చంద్ర ప్రభ వాహనంపై శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ మూర్తులు ఊరేగుతూ భక్తులను అలరించాయి. శుక్రవారం తో నవదిన బ్రహ్మోత్సవాలు .ముగిసి పోగా శని వారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా బుధవారం



ఉదయం ఆలయ వరుస ఉభయదార్లు అయిన కాణిపాకం, చినకాంపల్లి, వడ్రాంపల్లి, 44 బొమ్మ సముద్రం, 45.కొత్తపల్లి, చిగరపల్లి, తిరువణంపల్లి, అగరంపల్లి, పుణ్యసముద్రం,ఎగువ మారేడు పల్లి,దిగువ మారేడుపల్లి, సంతపల్లి,ఉత్తరబ్రహ్మణ పల్లి,కారకంపల్లి, కాణిపాకం పట్నం, పైపల్లి సిద్దంపల్లి,వంటి గ్రామాల కు చెందిన హరిజన వంశస్థులు ఉదయం స్వామివారి మూలవిరాట్ కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు తరువాత భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆలయ గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదార్లు గర్భాలయం, అంత్రాలయం,అర్ధ మండపం, ఆణి వేటి మండపం, సుభద మండపం వంటి ప్రదేశాలలో వివిధారకాల పరిమళ విదేశ పుష్పాలతో,మామిడి తోరణాలతో, అరటి బొద్దెలు తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమళ పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన చంద్ర ప్రభ వాహనం పై సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవం లో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణో త్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఒ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు,కోదండపాణి,వాసు,ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్,రాఘవేంద్ర ,ధర్మే శ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ,రవి, లతోపాటు వేదపండితులు ఉభయదార్లు వివిధ సుదూరా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం : ఏపీ గణేష్ ఉత్సవ సమితి

**పలమనేరు మేజర్‌న్యూస్:** గంగవరం మండల పరిధిలో ఉన్న చిన్నమనాయన పల్లి గ్రామంలో ఇటీవల వినాయక స్వామి నిమజ్జన కార్యక్రమానికి వెళ్లినప్పుడు జరిగిన సంఘటన దృష్ట్యా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50వేల రూపాయలు అందజేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర



సమితి ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర,జిల్లా కార్యదర్శి బాబు,కిరణ్, ఆర్ఎస్ఎస్ జిల్లా సేవ ప్రముఖ జనార్ధన్, జిల్లా ప్రచార ప్రముఖ ఓవర్ ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. వారి వెంట గంగవరం మండలం వీఆర్వో వెంకటమునిని, రమేష్, వారిఅందరి సమక్షంలో చినమనాయనపల్లి గ్రామానికి వెళ్లి జరిగినటు వంటి సంఘటనలో మృతి చెందిన చరణ్, భార్గవ్ అనే యువకులు గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో స్వర్గస్తులైనారు. వారికీ సంతాపాన్ని తెలియజేసి చరణ్ తల్లి భార్గవ్, తల్లికి ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి వారిచే ఒక్కొక్క కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం నగదు రూపంలో అందించడం జరిగిందన్నారు. ఇద్దరుకు కలిపి లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వామి, సేవకులు రేవంత్, సాయి భరత్, అలాగే గ్రామ పెద్దలు శ్రీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## విఘ్న గణపతి కి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే సీకే బాబు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక వన్నియర్ బ్లాక్ నందు కొలువుదీరిన గణనాధుడికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు బుధవారం తొలి హారతినిచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహకులు పయని సీ కే బాబు ని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీ కే.బాబు తనయుడు సీకే. సాయి క్రిష్ణా రెడ్డి అనుచరులు పెద్దఎత్తున పాల్గొన్నారు



## పవన్ కళ్యాణ్ ఫొటో చూసినా వైసీపీ నాయకులకు భయం

**- జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫొటో చూస్తే వైసీపీ నాయకులకు నిద్ర పట్టడం లేదని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫొటో ఉంచడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిల్ ఈరోజు ఏపీ హైకోర్టు విచారణ జరిపి, డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటు చేయరాదని నిషేధించే ఎలాంటి చట్టం లేదని స్పష్టం చేసింది. రాజకీయ కారణాలతోనే ఈ వ్యాజ్యం దాఖలైనట్లు వ్యాఖ్యానిస్తూ, పిల్ కొట్టివేసింది. ఇటీవల ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పవన్ సినిమాల్లో నటించొద్దంటూ హై కోర్టులో పిటిషన్ వేయడాన్ని గుర్తు చేశారు. పవన్ ఫొటోలు ప్రభుత్వ ఆఫీసుల్లో ఉండకూడదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇంకొన్ని రోజులు పోతే ఆయన గడ్డం పెచ్చొందని కూడా డిమాండ్ చేస్తారన్నారు. ప్రజల సమస్యలపై పోరాడాలని ఆయన హితవు పలికారు.

## ఆర్‌కేవిబి పేట గ్రామంలో పొలం పిలుస్తోంది

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్కే బి పేట పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ చిత్తూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ రామకృష్ణారావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు తగ్గించుకొని జీవన ఎరువులు ఎలా వాడుకోవాలి, నానో యూరియా వాడకము ఉపయోగాలు, పచ్చ రొట్ట ఎరువులు వాడకం, వల్ల కలిగే ఉపయోగాలు తదితర విషయాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు హేమలత సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు యుగంధర్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్. వినతి పత్రం అందజేశారు ప్రజా సమస్యలు ఎస్ఆర్ పురం మండలం పాతపాలెం గ్రామంలోని 11 సమస్యలు.వెదురుకుప్పం మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయితీ, ఆలమడుగు పంచాయతీ, పచ్చికాపలం పంచాయతీలోని రెవెన్యూ సమస్యలు. కార్వేటినగరం మండలంలోని గోపిశెట్టిపల్లి పంచాయతీలోని సామాన్య రైతు సమస్య. చిత్తూరు లోని ఏపీ ఎస్సీడీసీఎల్ స్టోర్ సిబ్బంది (శ్రామికులు) సమస్యలు. వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపల్లం గ్రామపంచాయతీలోని రెవిన్యూ సమస్య. సమస్యలన్నిటికీ పరిష్కారంతో కూడిన సానుకూల స్పందించినట్లు ఆయన తెలిపారు.

## ఎంపీడీఓగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.నెల్లూరు జిల్లాలో ఎంపీడీవోగా పని చేస్తున్న ఆయన బదిలీపై కుప్పం వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.అధికారులను, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో వెంకటేశ్వర్లకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని, బట్టందొడ్డి గ్రామ పంచాయతీ, గద్దూరు గ్రామంలో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మండల ఎస్ఐ ధనుంజయ రెడ్డి తెలిపారు. గద్దూరు గ్రామానికి చెందిన కృష్ణప్ప కుమారుడు 25 సంవత్సరాలు వయసు గల కుమార్ తాను నివాసము ఉన్న ఇంటిలో ఇంటి పైకప్పుకు చీరతో ఉరి వేసుకొని అనుమానాస్పద పరిస్థితుల్లో కనిపించాడు. మృతుడు కుమార్ సుమారు 9 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన చిట్టెమ్మను ప్రేమ వివాహం చేసుకొన్నాడు. ఒక కొడుకు, ఒక కుమార్తె సంతానము కలరని వారు ఇరువురికి మద్యం తాగే అలవాటుతో తరచుగా భార్యాభర్తలు గొడవ పడేవారని, ఈ నేపథ్యంలో బుధవారం కుమార్ సొంత ఇంటిలో ఉరి వేసుకుని అనుమానస్థితిలో మరణించినట్లు మరణించిన కుమార్ అన్న కె. దొరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కెవి నిరంజన్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కొల్లడం గ్రామానికి చెందిన కె.వి నిరంజన్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు సంయుక్త కార్యదర్శుల నియామకం జాబితాను రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ ప్రకటించింది. మండలంలో గత కొన్ని ఏళ్లుగా వైఎస్ఆర్సిపి పార్టీలో నిరంజన్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.దీన్ని గుర్తించి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిరంజన్ రెడ్డిని నియమించారు.రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నియమితులైన నిరంజన్ రెడ్డిని ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు బీరేంద్ర వర్మ,మండల నాయకులు బెల్ట్ రమేష్ తదితరులు అభినందనలు తెలిపారు.



## కిల్లి కృపారాణి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం : బిజెపి నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జాతీయ కాంగ్రెస్ నేత మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కిల్లి కృపారాణి బుధవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గూర్చి తేలికగా మాట్లాడిన మాటలను చిత్తూరు భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం నగరం లోని స్థానిక జన జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు చీకటి రోజు అని మాట్లాడ్డం దారుణమని, జాతీయ వాది , స్వయం సేవకులు, బాల్యం నుండి దేశం కోసం ధర్మం కోసం పాటుపడిన వ్యక్తి సిపి రాధాకృష్ణన్ లాంటి వారు పనిచేసిన సంస్థ గురించి కేవలం గా మాట్లాడటం శోచనీయమని, ఇండియా కూటమి అభ్యర్థి ఓడిపోతారని తెలిసి కూడా తెలుగు వారిని అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ పోటీలో నిలబెట్టడం, ఒక తెలుగు వ్యక్తిని అవమానపరచడమేనని, విభజన హామీలను గూర్చి సంక్షేమ కార్యక్రమాల గూర్చి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం అవివేకమని. 2019 నుండి 2024 వరకు మీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఈ విషయాలు మీకు గుర్తుకు రాదా అర్హత లేనివారికి సంక్షేమ పథకాలు పేరిట నిధులు జారీ చేయలేదా అని సహజ వనరులైన, ఇసుక గ్రానైట్ గనులు ఇష్టారాజ్యంగా దోపిడీకి గురి అవుతుంటే మీరు ఎందుకు మాట్లాడలేదని,మద్యపాన నిషేధం, యువతకు ఉద్యోగాల కల్పన జాబ్ క్యాలెండర్ మొదలైన మీ మేనిఫెస్టో అంశాలు నిర్వీర్యం అయిపోలేదా వీటన్నిటిని మరిచిపోయి నేడు సంఘపరివార్ నుండి దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తులు మీకు గుర్తు లేదా, సేవా భారతి , రాష్ట్ర సేవిక సమితి, జాతీయ వాలంటీర్లు విపత్తు సమయంలో స్వచ్ఛందంగా పనిచేయలేదా ఇవన్నీ తెలిసి కూడా మీరు మాట్లాడటం శోచనీయం. భవిష్యత్తులో హేయమైన మాటలు మాట్లాడి మీ స్థాయిని దిగజార్చుకోవద్దని బిజెపి సూచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామభద్ర, బ్రహ్మానంద రెడ్డి, కరుణాకర్ సిద్ధు, పాండియన్, సునీల్ కుమార్, రెడ్డి మస్తాన్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## ఇంజనీరింగ్ విద్యార్థులకు ముగిసిన ఓరియంటేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బీటెక్ మొదటి ఏడాదిలో చేరిన విద్యార్థులకు 15 రోజులు పాటు నిర్వహించిన ఓరి యంటేషన్, ఇండక్షన్ ప్రోగ్రాం బుధవారం శ్రీనివాస్ ఆడిటోరియంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య జి.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ డివి. సుబ్బారావు, డీన్ ఆచార్య కె. మల్లికార్జునరావు, సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.నారాయణ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.మునిలక్ష్మి పాల్గొన్నారు. విద్యార్థులకు వృత్తిప రమైన అభివృద్ధి, ఒత్తిడిని తగ్గించే సాధనంగా సంగీతం, మిమిక్రీ, విద్యా నైపుణ్యానికి పోషకాహార అవసరం మొదలైన వాటిపై వివిధ సెషన్లలో బోధించారు. ఇందులో భాగంగా కె.కార్తీక్ సాయి (తిరుపతి బర్డ్‌మ్యాన్) చే పక్షుల పరిశీలనపై ప్రజెంటేషన్, పర్యావరణ స్థిరత్వం, సామాజిక బాధ్యత, కార్బన్ నిర్వహణ యోగా తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 450 మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మెకానికల్, కెమికల్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాల పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నిర్మూలించాలి

**- బాలికలు మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సమాజములో మహిళలు బాలికలు చట్టాలను సద్వినియోగం చేసుకుని బాల్య వివాహాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ బాబు కోరారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఐతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు బాలికల చట్టాలు, ఆరోగ్య పోషణ ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ బాబు మాట్లాడుతూ, మహిళల కోసం ప్రభుత్వం అనేక చట్టాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఫోక్సో చట్టం పై ఆయన విద్యార్థులకు తెలియజేశారు. నేటి బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి, బాల్య వివాహాలను నివారించేందుకు కృషి చేయాలని చెప్పారు. బాలికలకు మహిళల కోసం ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వన్ లలిత కుమారి, సర్పంచ్ ఫైజిల్లా, ఎంపీటీసీ శేఖర్, పాఠశాల హెడ్మాస్టర్ జయరాం నాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18న వాహనాల వేలం

**గుడిపాల, మేజర్ న్యూస్:** ఈ నెల 18వ తేదీన గుడిపాల పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలు వేలంపాట వేయనున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 37 బైకులు, ఒక స్కార్పియో, ఒక మారుతి కారు ఉందన్నారు. ఆసక్తి గల వారు రూ. 2 వేలు డిపాజిట్ చేసి పేర్లు నమోదు చేసుకొని వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు. ఇతర వివరాలకు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

## వృత్తి నైపుణ్యంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వృత్తి నైపుణ్య శిక్షణలో మెలుకువలను అందిపుచ్చుకుని స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని శ్రీప ద్మావతి మహిళా అభ్యుదయ సేవా సంఘం మేనేజింగ్ డైరెక్టర్ వి మురుగేష్ పిలుపునిచ్చారు. ఎస్వీయూ విస్తరణ కేంద్రం, శ్రీపద్మావతి మహిళా అభ్యుదయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు పూర్తి నైపుణ్య శిక్షణ తరగతులు వారం రోజులపాటు నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం శిక్షణ కార్యక్రమానికి ఆచార్య డి.సాయి సుజాత అధ్యక్షతన ఉన్నితో వస్త్రాలు బొమ్మలు, పెన్సిల్, ఫ్లవర్స్ వస్తువుల తయారీపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ కే సుభాషిని హాజరై వృత్తి నైపుణ్య శిక్షణలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి శిక్షణలు అవసరమని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రావాలని సీఈవో జె ధర్మేంద్ర కుమార్ ఆకాంక్షించారు. ఇందులో మహిళ అధ్యయన కేంద్రం అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ డి.రమణ, డాక్టర్ వి జగదీశ్వరి, డాక్టర్ డి రాజేశ్వరి, డాక్టర్ పి సునీత నాన్ టీచింగ్ స్టాఫ్ ఉమాదేవి భాను తోపాటు పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం సభ్యులు సికె సరస్వతి, వి శంకరి, సరోజమ్మ, ఏ మోహన్, స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## పట్టు పెంపకంపై రైతుల అవగాహన కలిగి ఉండాలి-జాయింట్ డైరెక్టర్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పట్టు పెంపకంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సిరికల్చర్ జాయింట్ డైరెక్టర్ పద్మమ్మ అన్నారు. బుధవారం వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి రైతు సేవా కేంద్రం వద్ద పట్టు రైతులకు'నా పట్టు నా అభిమానం'పైన శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సిరికల్చర్ జాయింట్ డైరెక్టర్ పద్మమ్మ, సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్త డాక్టర్ భరత్, అసిస్టెంట్ డైరెక్టర్ గీత, రైతులు పట్టు పురుగుల పెంపకంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. పట్టుపురుగుల పెంపకంపై వచ్చే సమస్యలు, పట్టుపురుగుల రేరింగ్ గది నందు వచ్చేటువంటి వ్యాధులు, గాలిలో తేమశాతం, ఉష్ణోగ్రత గురించి రైతులకు తెలియజేశారు. మల్బరీ తోటల పెంపకం నందు వాడే ఎరువుల యాజమాన్యం, భూసార పరీక్ష గురించి రైతులకు వివరించారు. కొత్త రైతులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి వివరించారు. కార్యక్రమం నందు సిరికల్చర్ అధికారి వెంకటలక్ష్మి, గణేష్, పెరుమాళ్ళపల్లి సర్పంచ్ శశి ఆనంద రెడ్డి, ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## సూపర్ సిక్స్ సూపర్ హిట్

**– రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం**

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** అనంతపురంలో టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా నిర్వహించిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్టు మూడు పార్టీల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ అందిస్తున్న సహాయ సహకారాలతో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. కేంద్రం సహకారంతో రాష్ట్రంలో రానున్న కాలం సంక్షేమం, అభివృద్ధికి స్వర్ణయుగంగా మారుతుందని తెలిపారు. అయితే ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. విమర్శకుల నోటికి తాళం వేసేలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని దీనిని ఎవరు అడ్డుకోలేరన్నారు. ఈకార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలక వీటి విజయ్ కుమార్, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లెపు మునుస్వామి, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ నాయకులు తాడిమర్రి సురేంద్ర ఆత్మకుర్ ఆనంద్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ లో 6 9వ తరగతి ప్రవేశాల కోసం అక్టోబర్ 9వ తేదీలోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథ్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ స్కూల్ లేక 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## జన సైనికులకు అండగా జనసేన కొట్టేసాయి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసైనికులకు అండగా జన సేన ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి అన్నారు. శ్రీకాళహస్తి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీల సభ్యుడు తిరుకాల సోమయ్య ఇటీవల ప్రమాద వశాత్తు మృత చెందాడు, పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం జనసేన జిల్లా కార్యదర్శి కొట్టేసాయి అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు 5లక్షలు ప్రమాదబీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ, జన సేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ కార్యకర్తలు కోసం ఎంతో ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమాద బీమా పథకాన్ని అమలు చేశారు అన్నారు. కార్యకర్తలకు ఏవైనా అనుకోని ప్రమాదాలకు గురైన పక్షంలో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా వారు తీసు కున్న నిర్ణయానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, విజయకుమార్, ఈర్ల చిరంజీవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయాలి

**– టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** క్రీడలలో సత్తా చాటి జిల్లా ఖ్యాతిని పెంపొందించాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాల్లో సాఫ్ట్ టెన్నిస్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలో శారీరక ఉత్తేజతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తుందన్నారు. క్రీడలు ప్రోత్సాహానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు ఎంతగానో సహకరించినట్లు పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా క్రీడల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా 450 మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనగా విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు భార్గవి, కిశోర్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటముని, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ప్రణాళిక, అబివృద్ధి పై శిక్షణ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిషత్తు కార్యాలయం నందు బుధవారం కార్యాచరణ ప్రణాళిక నిర్మాణములో భాగముగా పంచాయతి అబివృద్ధి సూచిక పిఏఐ 1.0 నుండి పిఏఐ 2.0 వరకు పరివర్తన వ్యాప్తి పై ఒక రోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమము నందు పంచాయతీ అబివృద్ధి సూచికలో కనబరచిన అంశాల పై శిక్షణను పూర్తి చేసుకుని, పూర్తిగా అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమము నందు మండలములోని ప్రజా ప్రతినిదులకు, వివిధ శాఖల మండల అధికారులకు మరియు గ్రామపంచాయతి కార్యదర్శులకు అవగాహన కల్పించి, సందేహాలను నివృతి చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మండలము లోని ప్రజా ప్రతినిదులు,వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ పంచాయతి కార్యదర్శులు పాల్గొనారు.



## క్రీడల్లో జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయాలి

**– టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్**

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** క్రీడల్లో సత్తా చాటి జిల్లా ఖ్యాతిని ఇనుముడింప చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాల్లో సాఫ్ట్ టెన్నిస్ టేబుల్ టెన్నిస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్ పి బి ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఉత్తేజంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడల ప్రోత్సాహానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎంతగానో సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా క్రీడల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా 450 మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనగా విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు భార్గవి, కిశోర్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటముని, ఇందిర, పలువురు పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకు మరో రూపం విద్యార్థి విజ్ఞాన్

**– జిల్లా కోఆర్డినేటర్ మంథన్:దామోధర్ రెడ్డి**



**యాదమరి, మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం విద్యార్థులలో సృజనాత్మక ను,శాస్త్రీయ దృక్పథం, వెలికి తీసెందుకు నిర్వహించేప్రతిభ పరీక్ష విధ్యార్ధి విజ్ఞాన్ మంథన్ అని జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ కె.దామోదర్ రెడ్డి తెలియ జేసినారు. ఈయన కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు భౌతికశాస్త్ర అధ్యాపకులు. ఈపరీక్ష 6తరగతినుంచి 11తరగతి చదివే విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాస్తున్నట్లు తెలి పారు. వి.వి.యం.పోస్టర్ ను, హెచ్.యం.ఎ.పి.లలిత ఆద్వర్యంలో అవిష్కరించారు. ఈపరీక్షలో ఎన్నికైన విద్యార్థులకు ఇరవై నాలుగువేల పారితోషికం మరియు ప్రథమ,ద్వితీయ, తృతీయ స్ధానం సాదించి వారికి బహుమతులు అందిస్తామన్నారు. .ఈకార్యక్రమంలో అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని హెచ్ఎం పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి, రాష్ట్ర కౌన్సిలర్ భాస్కర రెడ్డి, తెలుగు నాడు జిల్లా అధ్య క్షులు వై.మధుసూధన్ ,మహేష్, రాజేశ్వరి, అరుణ, ఆశ, రమాదేవి, కె.భారతి,మంజుల మంజులత, భారతి, నాగ భూషణం, రంగనాధం, చిట్టి బాబు,షణ్మగం, అక్తర్, కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిరసనంబేడులో డిపిఓ పర్యటన

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనంబేడు పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి సుశీలదేవి పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ నందు చెత్త బండ్లు తిరగడం లేదని తక్కువ ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ నమోదు కావడంతొ వాటిపై స్థానిక మండలాదికారులతో ఆరా తీశారు. చెత్తబండ్లును వినిగించాలని అధికారులకు సూచించారు. చెత్త రహిత ప్రాంతంగా శిరసనంబేడు పంచాయతీని తీర్చిదిద్దాలన్నారు. వారి వెంట ఎంపిడిఓ ప్రమీలరాణి,స్థానిక నాయకులు ఉన్నారు.

## రైతులు సకాలంలో రుణాలు చెల్లించండి

**– డిసిసిబి బ్యాంకు ఓఎస్డి శ్రీలక్ష్మి**



**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి సహకార సంఘం నందు రుణాలు తీసుకున్న ప్రతి రైతు సకాలంలో వడ్డీని చెల్లించి ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీని పొందాలని డిసిసిబి బ్యాంకు ఓఎస్డి శ్రీ లక్ష్మీ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని యదమరి సహకార సంఘం అధ్యక్షులు చిత్ర నాయుడు అధ్యక్షతన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రుణాలు తీసుకున్న రైతులు మరియు వాయిదాలు పూర్తయిన మీరిన రుణాలపై ఏఆర్ ఫైల్ చేసిన రైతులతో సమీక్షించారు. సమావేశానికి హాజరైన రైతులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ సరైన సమయంలో వడ్డీ చెల్లించినట్లయితే మూడు పర్సెంట్ వడ్డీ రైతు కువస్తుందని తెలిపారు. సహకార సంఘం నందు రుణం తీసుకున్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు సలహాలు సూచనలు ఇస్తూ పిఎసిఎస్ సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. వాయిదా మీరిన రుణాల రైతులు సకాలంలో చెల్లించినట్లయితే సహకార సంఘం మరింత అభివృద్ధి చెందిందని దీనికి ప్రతి రైతు సహకరించాలని కోరారు. యాదమరి సహకార సంఘం సమావేశం కూర్చున్న డిసిసిబి ఓఎస్టీ శ్రీలక్ష్మిని చిత్ర నాయుడు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు,,రైతులు డిసిసిబి సూపర్వైజర్ శ్రీమతికవిత మరియు సంఘ సంఘ సీఈవో ఆరు గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు కోర్ట్ ప్రాంగణంలో సెప్టెంబర్ 13వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి వావిలి ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 న జరగబోయే లోక్ అదాలత్ నందు కాక్షిదారులు రాజీ మార్గమే రాజమార్గంగా ఎన్నుకొని పలమనేరు కోర్ట్ కి సంబంధించిన పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వి.కోట మండలలో ఉన్న సివిల్ కేసులు, క్రిమినల్, కేసులు, బ్యాంకు కి సంబందించిన కేసులు, ప్రీ లీటిగేషన్ కేసులు పరిష్కరించబడిన కేసులను ఈ జాతీయలోక్ అదాలత్ నందు రాజీమార్గంలో పరిష్కరింపబడును అని సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, ప్రభుత్వ అధికారులు కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి వైసీపీ ఇంచార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తాడేపల్లి లోని వై ఎస్ ఆర్ సి పి క్యాంప్ ఆఫీస్ నందు మాజీ సీఎం, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గం,పార్టీని బలోపేతం చేయటం గురించి పలు విషయాలు చర్చించారు. వెంకటగిరి నియోజకవర్గం లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ మాజీ సీఎం జగన్ సూచించారు.

## నేడు శాంతిపురంలో ఉచిత ఆర్థోపెడిక్,ఫిజియోథెరపీ వైద్య శిబిరం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రజలకు ఇతర ప్రాంతాల ప్రజల ఆరోగ్యం కోసం కుప్పం బిఆర్డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న బి.ఆర్.డి క్లినిక్ నందు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఉచిత ఆర్థోపెడిక్,ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించునున్నట్లు బి.ఆర్.డి ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ సురేష్ బాబు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ వైద్య విభాగం నందు మందకొడి జీవనశైలి కలిగి ఉన్నవారికి,మెడ నొప్పి,నడుము నొప్పి,భుజం నొప్పి, డిస్క్,వెన్నుముక సమస్యలు,కీళు ,,కండరాల, నరాలు బలహీనతలు, నడుము కింద భాగంలో నొప్పి, కీళ్ల నొప్పితో చాలా కాలం నుండి బాధపడుతున్న వారికి ప్రత్యేకమైన చికిత్స అందించబడుతుందన్నారు. అలాగే ఫిజియోథెరపీ వైద్య విభాగం నందు మాన్యువల్ థెరపీ,రిహాబిలిటేషన్,కైరో ప్రాక్టిక్,కప్పింగ్ థెరపీ,డ్రై నీడిల్ థెరపీ,ఎలక్ట్రో థెరపీ,ఎక్స్ ర్సిస్ థెరపీ,చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫిజియోథెరపీ చేసుకొన్న వారికి 50% డిస్కౌంట్ ఇస్తారు. ఈ శిబిరం లో శస్త్ర చికిత్సకు ఎంపిక కాబడిన వారికి కుప్పం ఆసుపత్రి లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శాంతిపురం బి.ఆర్.డి క్లినిక్ నందు గైనకాలజీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్ హరిత మండవ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం, గురువారం సాయంత్రం 4:00 గంటల నుండి 6:00గంటల వరకు మరియు ప్రతి ఆదివారం ఉదయం 11:00గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ప్రెగ్నెన్సీ కేర్, స్కానింగ్ సదుపాయం,సంతానంలేని వారికి ప్రత్యేక చికిత్స,అన్ని రకాల స్త్రీ సంబందిత వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టీటీడీ ఈఓగా రెండోసారి అవకాశం రావడం / మరింత బాధ్యతను పెంచింది



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు.స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుని కలిసి సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు.దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## భువనేశ్వరిదేవి కృషికి నిదర్శనం ఈ అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి దేవి కృషి పట్టుదల అంకితభావం సేవలకు ఈ అవార్డు నిదర్శనమని ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రతిష్టాత్మక రాష్ట్రము ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా డాక్టర్ సి భువనేశ్వరి దేవి అందుకున్నారు. ఈ మేరకు బుధవారం పద్మావతి డిగ్రీ పిజి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సి భువనేశ్వరి దేవిని అధ్యాపకులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణమ్మ మాట్లాడుతూ పరిశోధన, అకాడమిక్, కరికులర్ వంటి వాటిలోని భువనేశ్వరి దేవి ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డును అందజేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించి ఘనంగా సన్మానించారు. ఇందులో డా ఉమారాణి, డా విద్యుల్లత, డా జయశ్రీ, డా జ్యోతి, డా ఉమాదేవి, డా కృష్ణవేణి, డా శిరీష, డా సునీత, సాయికుమారి, డా లక్ష్మి, హేమలత, కుసుమ, అధ్యాపకులు పాల్గొన్నారు.



## టీటీడీ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన పూర్వపు ఈవో

**తిరుమల మేజర్ న్యూస్,** టీటీడీ ఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన టీటీడీ పూర్వపు ఈవో జె.శ్యామలరావు తనకు విధి నిర్వహణలో సహకరించిన టీటీడీ అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 నెలల కాలంలో తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. వచ్చే 25 ఏళ్ల పాటు స్వామివారి అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పూర్వపు ఈవోకు రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసిన మదనపు ఈవో వెంకయ్య చౌదరి.

## శ్రీవారి మేల్చట్ వస్త్రాలకు రూ.43.45 లక్షలు విరాళం

**తిరుమల మేజర్ న్యూస్,** తిరుమల శ్రీవారికి ఒక సంవత్సరం పాటు వినియోగించే 55 సెట్‌ల మేల్చట్ వస్త్రాలకు అయ్యే రూ.43.45 లక్షలను బుధవారం వారణాసికి కాశీమఠం మఠాధిపతి శ్రీమద్ సమ్యమీంద్ర తీర్థ స్వామీజీ మార్గదర్శకత్వంలో ఆ మఠం ప్రతినిధి కే.నారాయణ షెనోయ్ అనే భక్తుడు బుధవారం విరాళంగా అందించారు.ఈ విరాళానికి సంబంధించిన డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జ్యోతుల నెహ్రూ, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడా విజేతలను అభినందించిన కలెక్టర్

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్.** బీహార్ రాష్ట్రం బెంగుసారాలో సెప్టెంబర్ 4 నుండి 8 వరకు జరిగిన 9వ జాతీయస్థాయి లేజర్ రన్ ఛాంపియన్‌షిప్-2025 లో ప్రతిభ కనబరిచిన చిత్తూరు జిల్లా క్రీడాకారులను బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించి, సత్కరించారు. చిత్తూరు టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం మనవడు, బృందావన్ స్కూల్ విద్యార్థి డి.సాయి భార్గవ్ భారతదేశం తరఫున సౌతాఫ్రికాలో డిసెంబర్ 7 నుండి 12 వరకు జరగబోయే అంతర్జాతీయ లేజర్ రన్ పోటీలకు ఎంపికైనందుకు, కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న పి.నిర్మల, షేక్ హాఫీఫా, కె.సౌమ్య, పి.విగ్నేష్ లను కూడా కలెక్టర్ సాలువాతో సత్కరించి, క్రీడా పతకాలు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని, క్రీడాకారులు మరింత కృషి చేసి భారతదేశానికి గౌరవ ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

## పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలికిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్..



**తిరుపతి, మేజర్ న్యూస్ :** అనంతపురం లో జరిగిన సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ బహిరంగ సభకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బుధవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్‌ను హస్త కళాకారుల తయారు చేయబడిన శాలువతో సత్కరించారు.

## కాణిపాకం వరసిద్ధునికి మాజీ ఎడిసి పట్టు వస్త్రాలు సమర్పణ

**ఐరాల,(మేజర్ న్యూస్)** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసీద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన చంద్ర ప్రభ వాహనం సందర్భంగా అగరంపల్లి గ్రామానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మాజీ అడిషనల్ కమీషనర్ జి.కేశవులు దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో పెంచలకిషోర్ ఆలయ ప్రధాన అర్చకులు,ఎన్. సోమశేఖర్, వేదపండితులు ఆలయ సంప్రదాయ ప్రకారం శుభద మండపం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఏడిసి దంపతులు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉదయ దార్ల పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల స్థాయిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా మూల కండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఆర్ బాబును కేఎం పురం డిఎం పురం ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలపతిరావు భీమారావు ప్రకాష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ బాబు అంకితభావంతో విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని అతని సేవలను కొనియాడారు.

## ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణలో మరుగుదొడ్లకు తాళాలు




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో విద్యార్థిని విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన మరుగుదొడ్లకు తాళాలతో దర్శనమిస్తుంది. ఈ కళాశాలలో దాదాపు వివిధ ట్రేడ్లలో 130 మంది విద్యార్థి విద్యార్థులు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. వీరి కోసం పురుషులకు స్త్రీలకు వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మించారు. అయితే పురుషులకు మాత్రం తాళాలు తీసి ఉన్నారు. స్త్రీలకు మాత్రం మరుగుదొడ్లను తాళాలతో దర్శనమిస్తుంది. అదేవిధంగా కళాశాలలో ముందర సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. అయితే దానికి సంబంధించిన విద్యుత్ తీగలు తొలగించారు. కళాశాలలో ఏం జరుగుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. కళాశాల ఆవరణలో పారిశుధ్య అధ్వానంగా పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మహిళలకు ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు తాళాలు తొలగించి సీసీ కెమెరా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం స్టెప్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణకు తీసువాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు మేనేజరు భాస్కర్, సిబ్బంది మౌనిక, కళావతి, సునీత, దేవేంద్ర, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంట్లోకి దూసుకెళ్ళిన ఆటో.. పలువురికి గాయాలు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ యర్రపల్లి నుండి రాయలపేట వద్ద గల గౌరవమాకులపల్లి కి వెళ్తుండగా దుర్గసముద్రం వద్ద ఆటో యాక్సిడెంట్ అయ్యింది.డ్రైవర్ విశ్వనాథకు ఫిట్స్ రావడంతో సాయంత్రం ఆరుగంటలకు ఆటో అదుపుతప్పి నివాస గృహంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి గాయాలు అయ్యాయి. అందులో విశ్వనాథ్, హరతి,తేజశ్రీ, మంజుల, మంజులకు గాయాలు అయ్యాయి. అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో వారు స్వయంగా పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.మహిళలు అందరూ ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు అందించి,క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చారు. ఈ ప్రమాదం పై కేసునమోదు చేసుకొన్నట్లు ఎస్సై నాగేశ్వరావు తెలిపారు.






## గంగమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి రోజా

**నగరి, మేజర్ న్యూస్:** పట్టణంలో గంగమ్మ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఈ జాతరతో పాటు పరిసర గ్రామాల్లోని 15 గ్రామాలలో కూడా జాతర జరుగుతుంది. దీంతో ఈ జాతర ప్రత్యేకతను సంతరించుకుంది. ఉదయం నుంచే గంగమ్మ కొలువుదీరే ప్రదేశం, దేశమ్మ, ఓరుగుంటలమ్మ ఆలయాల వద్ద మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకుంటున్నారు. ఇప్పటికే గంగమ్మ దర్శనానికి భక్తుల రద్దీ జాతర మొక్కుబడుల్లో ప్రధానమైన వేపాకు సారె సమర్పించేందుకు యువకులు వేపాకు రెమ్మల సేకరణలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించు కోవడంతో పాటు ఓరుగుంటలమ్మ, దేశమ్మ తల్లిని కూడా దర్శించు కున్నారు. సింహవాహిని అలంకరణలో దేశమ్మ తల్లినీ అలాగే లక్ష్మి అలంకారంతో ఓరుగుంటలమ్మను కూడా దర్శించుకోవడం జరిగింది. జాతర మహోత్సవంలో ఆమెను జాతర కమిటీలు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి ఆహ్వానించి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలతో



మాజీ మంత్రినీ పూజారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6 న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం
- చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ పిలుపు

**చిత్తూరు(అర్బన్) మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి, ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.నాగరాజు, చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. విజయ్ కుమార్ లు మాట్లాడుతూ... సుమారు 70% మంది యువకులు చదువుకొని ప్రభుత్వ రంగాలలో, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు రాకపోవడంతో కుటుంబాన్ని పోషించడానికి ఉపాధి లేక వేరే గత్యంతరం లేక డ్రైవింగ్ శిక్షణ పొంది అప్పు జేసి వడ్డీకి డబ్బులు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ఆటో ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేకపోవడం బాధాకరమన్నారు గతంలో ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 10,000 రూపాయలు మంజూరు అయ్యేది కానీ డ్రైవర్ గా ఆటో డ్రైవర్ గా సంవత్సరాలు తరబడి ఆటో



వృత్తిని నమ్ముకొని ఆటో నడుపుతూ జీవిస్తున్న ఆటో డ్రైవర్ కు ప్రభుత్వ సహాయం అందకపోవడం బాధాకరమన్నారు ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యవసర ధరలు పెరుగుతున్న సందర్భంలో అంతంతమాత్రంగా రోజువారి సంపాదనతో కొట్టుమిట్టాడుతున్న ఆటో డ్రైవర్ల సంపాదనపై రాపిడ్, ఓలా, ఓబార్ లాంటి ఆన్లైన్ సంస్థతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేయడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్టు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21,31 వలన తీవ్ర నష్టం జరుగుతున్నదని ఈ జీవోలను ఉపసంహరించుకోవాలని, మహానగరాల్లో తప్ప చిన్న చిన్న పట్టణాల్లో,నగరాల్లో రాపిడ్, ఓలా, ఓబార్ లాంటి సంస్థలపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి అక్టోబర్ నెల 6 వ తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చలో కలెక్టరేట్ కార్యాలయానికి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు గోపినాథ్, రమాదేవి, తో పాటు చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా నాయకులు మోహన్,రఘు, వసంతరాయులు, పొన్ను రంగం, అన్న దొరై,దినకరన్, చిన్ని, శివ,ధన శేఖర్ లోక,రంగా తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో పవన్ కళ్యాణ్ ను కలిసిన రాజారెడ్డి

**తిరుపతి, మేజర్ న్యూస్:** అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్... సూపర్ హిట్ బహిరంగ సభకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బుధవారం తిరుపతి జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేశారు. అనంతరం రాజారెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు 100% మామూలు చేసిన ఘనత మాదేనని చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలందరి చేత అభిమానాన్ని కొరుకుంటున్నా కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని ప్రజలంతా జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు అన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాల అన్న లక్ష్యముతో వేలకోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని చెప్పారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభతో టిడిపి జనసేన బిజెపి



కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. రాబోయే మూడున్నర ఏళ్లలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం చెందుతూ స్వర్ణ యుగం ల మారబోతోందని రాజారెడ్డి తెలిపారు.

## యోగా జ్యోతి అవార్డు గ్రహీత యోగా మాస్టర్ అయిలం సుజాత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బెంగళూరు రోటరీ బెంగళూర్ గ్లోబల్ యోగ, రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూర్ కళ్యాణ్, యోగా యూనివర్సిటీ ఆఫ్ అమెరికన్స్ వారు నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాళహస్తి వాస్తవ్యురాలు యోగా మాస్టర్ అయిలం సుజాతకు యోగా జ్యోతి అవార్డును అందించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో యోగ సాధనలో సేవ చేస్తున్న మాస్టర్లకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ గౌరవ ప్రాధమైన ఈ అవార్డులు సాధించడం శ్రీకాళహస్తి వాసిగా చాలా ఆనందంగా ఉందని, యోగ సాధనలో మాస్టర్‌గా సేవలందిస్తున్న వారిని గుర్తించి, నాకు ఈ అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.





## ఇష్టానుసారంగా ఎర్రమట్టి దోపిడీ- పట్టించుకోని అధికారులు!

### – రెవిన్యూ సిబ్బంది తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

**చౌడేపల్లి చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలం లోని శెట్టిపేట గ్రామ పంచాయతీ, తోటకురపల్లి గ్రామం సమీపంలో ఆంజనేయుని గుండు సమీపంలో కొత్తపల్లికి చెందిన ఒక రైతు మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక ట్రాక్టర్ లోడ్డు నాలుగు వందలా యాభై లెక్కన చేనుకు సుమారు వందలోడ్లు పైగా ఎర్రమట్టిని తోలుకోవడం జరిగింది.ఈ విషయం పైన ఉదయం పదకొండు గంటల సమయంలో గ్రామ రెవిన్యూ అధికారి రెడ్డెప్ప కు విషయం గ్రామస్తులు తెలియజేయగా, వెంటనే నిలుపుదల చేస్తామని చెప్పారని .ఐతే సాయం త్రం వరకు ఎర్రమట్టి తోలడంతో వారు సదరు విషయం రెవిన్యూ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఈ విషయం లో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం నిండుగా ఉండడంతో భారీగా చేతులు మారినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.శెట్టిపేట గ్రామ పంచాయతీ లో అడ్డగుట్ట ప్రాంతంలో ఈ విధముగా సుమారు రెండు ఎకరాల వరకు కొండను సైతం తవ్వి ఎర్రమట్టిని తోలుకోవడం పై పలు విమర్శలు వస్తున్నాయి.ఈ మట్టి మాఫియా గత కొన్ని నెలలుగా గుట్టు చప్పుడు కాకుండా సాగుతుందని,ట్రాక్టర్లతో మట్టి తోలుతున్నప్పుడు మార్గమధ్యంలో గల ఇండ్ల లో దుమ్ముదూళి నిండిపోతుందని, ఈ విషయం పైన ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని గ్రామస్తులు వాపోయారు. అంతే కాకుండా ఎవరైనా పత్రికా న్యూస్ రిపోర్టర్లు వెళ్ళి ఫోటోలు, విడియోలు తీసుకొని వస్తే వెంటనే రాజకీయ నాయకుల నుండి సదరు రిపోర్టర్లకు ఫోన్లు వెళ్తున్నాయి.వార్తాకథనాలు రాయవద్దని, న్యూస్ రిపోర్టర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పుకార్లు చేస్తున్నారు. వీళ్ళ పుకార్లకు భయపడి న్యూస్ రిపోర్టర్లు ముందుకు రావడం లేదు. అంటే పత్రికా స్వేచ్ఛ అంటే కూడా తెలియని నాయకులున్నారని ఇట్టే అర్థమౌతుంది.అంటే ఈ సంఘటన ఆధారంగా వీళ్ళ అవినీతి ఏ స్థాయిలో ఉందో కావున వెంటనే అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## తిరుపతిలో జరిగే కార్యనిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**చౌడేపల్లి రూరల్ మేజర్న్యూస్:** తిరుపతిలో ఈనెల 11న జరగబోయే ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన



తర్వాత ఎస్సీ ఎస్టీలపై అఘాయిత్యాలు ఊపొందుకున్నాయన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ఎస్సీ లపై దౌర్జన్యాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. వీటన్నింటి పరిష్కారం కోసం ఈనెల 10న తిరుపతిలో జరిగే సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎస్సీ లందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, పుంగనూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాంకు రెడ్డప్ప, మండల అధ్యక్షుడు గోవిందయ్య, వైకాపా నాయకులు చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ నాయకులు పవన్ రాయల్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలి

### – ఏపీ ఎస్పీ డీసీ ఎల్ ఆపరేషన్ డైరెక్టర్ గురవయ్య

**పెనుమూరు మేజర్ న్యూస్:** మండలంలోని విద్యుత్ వినియోగదారులకు రైతులకు ఉద్యోగస్తులు అందుబాటులో ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ గురవయ్య సూచించారు. బుధవారం పెనుమూరు విద్యుత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ సిబ్బంది అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు సకాలంలో విద్యుత్ సరఫరాను అందించాలని, అలాగే విద్యుత్ అంతరాయం కలిగిన సమయాన్ని పాటించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా రైతులకు విద్యుత్ ఉద్యోగులు సకాలంలో అందుబాటులో ఉండి వారి విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా విద్యుత్ కార్యాలయం పరిసర ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.



కార్యక్రమంలో చిత్తూరు రూరల్ విద్యుత్ శాఖ ఈ ఈ సురేష్ కుమార్, ఎం ఆర్ టి బాబు, డిప్యూటీ ఈ శేషాద్రి రెడ్డి, పెనుమూరు విద్యుత్ ఏఈ తులసి ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓల్గా టైమ్స్ యూట్యూబ్ ఛానల్ పై పోలీసులకు తెదేపా ఫిర్యాదు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిత్తూరు తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆత్మాభిమానం దెబ్బతినేలా.. అసత్య, తప్పుడు కథనాలను ప్రసారం చేసిన ఓల్గా టైమ్స్ ఛానల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిత్తూరు నియోజకవర్గ తెదేపా, భాజాపా నాయకులు చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, 1వ పట్టణ సీఐ మహేశ్వర్ లకు ఫిర్యాదు చేశారు. బుధవారం సాయంత్రం చిత్తూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు అందించారు. "చిత్తూరు లో చేతులు కలిపిన టిడిపి , వైసీపీ" అనే వీడియో కథనంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా, కల్పిత, అసత్య సమాచారంతో వార్త కథనాలు ప్రసారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ పరువుకు నష్టం కలిగించేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా, పరువు నష్టంతో కూడిన కథనాలు ప్రసారం చేయడంపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 మేరకు కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి తప్పుడు ప్రసారాలు ద్వారా ప్రజలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని, అనవసర రాజకీయ గందరగోళానికి గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఓల్గా టైమ్స్ రిపోర్టర్/ఎడిటర్, తప్పుడు కథనం ప్రచారం చేసిన వారిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుడు కథనాలు ప్రసారం చేసిన వోల్గా టైమ్స్



వారు బేషరతు క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్,కాజూరు రాజేష్,మోహన్ రాజ్, వరలక్ష్మి, నళిని తిరుకుమరన్,నీరాజక్షలు నాయుడు,భువనేశ్వరి, పచ్చయప్ప, లీలావతి,అత్తు భాయ్, కాలేషా భాజాపా నాయకులు అట్లూరి శ్రీనివాసులు, తెదేపా నాయకులు హరి, ఉదయ్, మోహన్ రాజ్, ప్రతాప్ నాయుడు, బాల, వరలక్ష్మి, సబితా, గోకుల్, యువరాజ్, అన్సర్, నవనీత, ధనసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పెంపొందించేందుకే గిర్నార్ దత్త పాదయాత్ర

**రామచంద్రపురం మేజర్న్యూస్ :** ఆధ్యాత్మికతను పెంపొందించడానికి గిర్నార్ దత్త క్షేత్రం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ తెలిపారు. బుధవారం వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లాలో జూలై 10న గురు పౌర్ణమి పురస్కరించుకొని వినరాజుపల్లి ప్రారంభించారని తెలిపారు ఈ యాత్ర త్రయంబకేశ్వర్ మందిర్ వరకు కొనసాగుతుందని అన్నారు ఈ యాత్రలో వందలాది దేవాలయాలను సందర్శించామని తెలిపారు మానవాళి



శ్రేయస్సు, ప్రకృతి పునరుద్ధరణ,గోసంతతి అభివృద్ధి కోసం ఈ యాత్రను చేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ క్రమంలో వందలాది ఆలయాలు సందర్శించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతులు పంచారు వేలాదిమంది భక్తులు ఆశీర్వాదాలు పొందారన్నారు ఈ యాత్రలో భాగంగా దారి పొడవునా గ్రామ గ్రామన భక్తులు కడుపునిండా అన్నం పెట్టి తమ కుటీరాలలో ఆశ్రయం ఇచ్చి సేవలో పాలుపంచుకున్నారు స్వామీ సేవ చేసిన స్వామీజీకి సేవలు అందించిన భక్తులకు మంగళ శాసనాలు తెలియజేశారు.

## 15 న కలెక్టరేట్ ముట్టడి, 18 న చలో విజయవాడ

### – ఏపీ ఆటో రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు...

**సూళ్లూరుపేట, రూరల్, మేజర్, న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని డాక్టర్ బి. ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆటో



కార్మికులు ఎర్రా జెండాలతో బుదవారం రాష్ట్ర ప్రభుత్వాని వ్యతిరేకంగా తిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగం, వాటిలో ఆటోల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేదని, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక శ్రీ శక్తి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికులు వీధిన పడ్డారని, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ ఉపాధి లేక నిరుద్యోగ యువకులు ఉన్నత చదువులు చదివి ఆటో డ్రైవర్ గా మారుతున్నారని, వచ్చిన ప్రభుత్వాలు వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం ద్వారా అప్పులతో ఆటోలు కొనుగోలు చేసుకుని కుటుంబాలు పోషించుకుంటున్నారని అలాంటి ఆటో కార్మికుల వారిపై ప్రభుత్వాలు కార్మికుల కడుపు కొడుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 15 న తిరుపతి కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని ఏపీ ఆటో రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.

## బోయకొండ దసరా మహోత్సవానికి చల్లా బాబుకు ఆహ్వానం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 23 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చకులతో కలిసి పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ,చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలకు ఆహ్వానం పలికారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి, అర్చకులు సుధాకర్ ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# టీటీడి ఉన్నతాధికారులకు దశ దిశ నిర్దేశించిన నూతన ఈవో

**తిరుమల మేజర్ న్యూస్,** బ్రహ్మోత్సవాలకు గడువు లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి.సమిష్టిగా పనిచేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిద్దాం. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సేవా దృక్పథంతో, మరింత బాధ్యతగా సేవలు అందించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ ఉన్నతాధికారులకు దశ దిశ నిర్దేశించారు. తిరుమల అన్నమయ్య భవన్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఉన్నతాధికారులతో పరిచయ కార్యక్రమం మరియు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు కేవలం 2 వారాలు మాత్రమే ఉన్నాయని, గడువు లోపుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడుకుంటూ, భక్తులకు ఇంకా ఎలాంటి మెరుగైన సేవలు అందించాలో ముఖ్యమంత్రి సూచించారన్నారు. అదేవిధంగా, టీటీడి చైర్మన్ వచ్చే ఫీడ్ బ్యాక్, బోర్డు మెంబర్స్, డయల్ యువర్ ఈవో, ఐవిఆర్ఎస్, వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ, సర్వే తదితర మార్గాల ద్వారా ఎప్పటికప్పుడు భక్తులను అభిప్రాయ సేకరణ తీసుకుని ఇంకా మెరుగైన సేవలను అందించే అంశంపై దృష్టి పెట్టాలని కోరారు. అదేవిధంగా, వీలైనంత వరకు ఆధునిక టెక్నాలజీ సాయంతో మరింత మెరుగైన సేవలు అందించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. టిటిడిలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. ఉదయం కాలినడకన తిరుమల వస్తుంటే చాలా మంది భక్తులు టిటిడిలో అందుతున్న సేవలపై సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే, భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు చాలా రుచికరంగా, నాణ్యంగా ఉన్నట్లు భక్తులు చెప్పారన్నారు. తక్షణం చేపట్టే అభివృద్ధి పనులు, దీర్ఘకాలికంగా చేపట్టనున్న పనులపై కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు అందించే సేవలతోపాటు, విధానపరమైన నిర్ణయాలలో టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమిష్టిగా నిర్ణయం తీసుకుని భక్తులకు వేగంగా, నాణ్యంగా సేవలు అందిద్దామన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, తిరుమలలో వసతి, అన్నప్రసాదాలు, డొనేషన్ తదితర శాఖలలో విధానపరమైన వ్యవస్థలను తీసుకువచ్చామని, దశల వారీగా టిటిడిలోని అన్ని శాఖలలో ఇదే విధానాన్ని తీసుకువచ్చి వ్యవస్థలను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఈవోకు నివేదించారు. టిటిడి జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ, స్థానిక ఆలయాలలో మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా సనాతన ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. టిటిడి స్థానిక ఆలయాలను 14 జోన్ లుగా విభజించి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ, అలిపిరి టోల్ గేట్ వద్ద



ఆధునికరించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు మోసాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని, అదే సమయంలో సైబర్ ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. మొదటగా ఉన్నతాధికారులు అందరూ తమ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను టిటిడి ఈవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడిలోని పలు శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఇది మన అందరి ప్రభుత్వం

**"మన సచివాలయం - మన ప్రజలు" కొత్త కార్యక్రమానికి శ్రీకారం.**

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం, మల్లానూరు, మొల్లచేను, చెక్కునత్తం పంచాయతిలలోమండల పార్టీ అధ్యక్షులు మల్లానూరు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయకమిటి సమావేశాన్ని నిర్వహించారు."ఇది మనందరి ప్రభుత్వం" – "మన సచివాలయం-మనప్రజలు" నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు సచివాలయాల్లో అధికారులతో పాటు, స్థానిక పంచాయతీ సమన్వయ కమిటీ నాయకులు ఇద్దరు వంతున ప్రజలకు అందుబాటులో వుండాలని, అటెండెన్స్ రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలని వారు తీర్మానించడమైనదని తెలిపారు. త్వరలో అన్ని సచివాలయాల్లో.. అమలవుతుంది అని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి చెక్కు నత్తం మణి, కనకరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారిలో వరద నీటి నిల్వకు చెక్

**- వెంకటంపేట వద్ద పైప్ లైన్ - పరిశీలించిన ఈవో, నాయకులు**

**చంద్రగిరి , మేజర్ న్యూస్** వెంకటంపేట వద్ద చంద్రగిరి ఫ్లైఓవర్ నుంచి తిరుపతి ప్రధాన రహదారిలో రోడ్డుపై వరద నీరు నిల్వ కుండా అధికారులు చర్యలు చేపట్టారు. చినుకు పడితే ఈదారిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడేది. చాన్నాళ్లుగా దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా పరిశీలించి శాశ్వత పరి ష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. గతంలో కూడా రోడ్డుకు ఇరువైపుల కాలువలు తీసినా ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి రోడ్డు కింది భాగంలో పైపులైన్ ఏర్పాటు చేయడానికి గోతులు తీశారు. వరద నీరు రోడ్డుపై నిల్వకుండా ఉండేందుకు పటిష్టంగా పనులు చేపడుతున్నారు. ఈపనులు పూర్తైయితే వరద నీరు మురుగు కాలువలో కలిసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులను టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా, మాజీ సర్పంచ్ మనోహర్, చంద్రగిరి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పరిశీలించారు. పనులు వేగవంతం చేసి వర్షం వస్తే నీళ్లు నిలవ లేకుండా చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.



## టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

**తిరుమల మేజర్ న్యూస్,** బెంగళూరుకు చెందిన లాక్విన్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి జె.దేవరాజులు అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు బుధవారం రూ. 10 లక్షల విరాళాన్ని అందించారు. ఈ మేరకు దాత విరాళం డీడీని తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు అందజేశారు.

## ఆత్మహత్యలపై అవగాహన సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం క్లినికల్ సైకాలజి విభాగం ద్వారా ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఉపన్యాసకురాలిగా రేణిగుంటలోని శ్రీబాలాజీ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సైకోయ్యాటరీ విభాగం డాక్టర్.అరుణ, డాక్టర్.మాధవి హాజరై ఆత్మహత్య నివారణపై విలువైన సూచనలు అందించారు. వారి ప్రసంగం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనేవారిలో అవగాహన పెంపొందించింది. ఈ సందర్భంగా క్లినికల్ సైకాలజి విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్. రజని, అధ్యాపకులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ లత, విద్యార్థులు పాల్గొన్నారు.





## అక్రమంగా మట్టి తరలింపు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని యాలకారి కండ్రిగ గ్రామ పొలాల్లో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు.రెవిన్యూ శాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామం నుండి జెసిబి తొ పదుల సంఖ్యలో ట్రాక్టర్ ల ద్వారా మట్టి ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ట్రాక్టర్ ట్రిప్ కు ఒక రేట్ నిర్ణయించుకొని మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు ఈ అక్రమ మట్టి తరలింపు పై అడ్డు కట్ట వేస్తారో లేదో వేచి చూడాలి మరి.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు రెండో పట్టణ శివారు ప్రాంతమైన గాంధీనగర్ క్రిస్టియన్ సమాధుల వద్ద అనుమానాస్పద స్థితిలో యువకుడు (35) మృతి చెందాడు. బుధవారం ఉదయం సమాచారం తెలుసుకున్న రెండవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన యువకుడు టిడ్కో అపార్ట్మెంట్లో ఉంటూ కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం. కొద్ది కాలంగా గూడూరు పట్టణంలో జరుగుతున్న పలు సంఘటనలతో దారుణ హత్య కూడ పట్టణంలో సంచలనం కలిగించింది. దీంతో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే పోలీసుల అదుపులో ఒకరు ఉన్నట్లు తెల్సింది. అక్రమ సంబంధం కారణంగానే హత్య సంఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించుకున్నట్లు తెల్సింది. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

**చంద్రగిరి, మేజర్ న్యూస్** సమాజములో మహిళలు బాలికలు చట్టాలను సద్వినియోగం చేసుకుని బాల్య వివాహాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ బాబు కోరారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఐతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు బాలికల చట్టాలు, ఆరోగ్య పోషణ ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ బాబు మాట్లాడుతూ, మహిళల కోసం ప్రభుత్వం అనేక చట్టాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్



గురించి వివరించారు. ఫోక్సో చట్టం పై ఆయన విద్యార్థులకు తెలియజేశారు. నేటి బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి, బాల్య వివాహాలను నివారించేందుకు కృషి చేయాలని చెప్పారు. బాలికలకు మహిళల కోసం ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వన్ లలిత కుమారి, సర్పంచ్ ఫైజిల్లా, ఎంపీటీసీ శేఖర్, పాఠశాల హెడ్మాస్టర్ జయరాం నాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతలో సూపర్ హిట్






